

## తుల

చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు
ఆదాయం: 14 వ్యయం: 11
రాజపూజ్యం: 7 అవమానం: 3

**చైత్రం:** ప్రారంభించిన పనులను శ్రద్ధతో పూర్తిచేస్తారు. ఆదాయం స్థిరంగా ఉన్నా, ఖర్చులు పెరుగుతాయి. ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వైశాఖం:** వృత్తి, వ్యాపారాల్లో పనివారితో ఇబ్బందులు తలెత్తవచ్చు. పనుల్లో జాప్యం ఏర్పడుతుంది. ఆర్థికంగా సర్దుబాట్లు అవసరం కావొచ్చు. కొత్త నిర్ణయాలు వాయిదా వేసుకోవడం మంచిది.

**జ్యేష్ఠం:** రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆలస్యమైనా చేపట్టిన పనులు పూర్తవుతాయి. కుటుంబంలో సంతోషం వెల్లివిరుస్తుంది. ఉద్యోగంలో తోటివారి సహకారం లభిస్తుంది. భూలావాదేవీలు కొంత వరకు కలిసివస్తాయి.

**ఆషాఢం:** ఈ నెల మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆటంకాలు ఎదురైనా అన్నిటా విజయం సాధిస్తారు. ఉద్యోగంలో సంతృప్తి లభిస్తుంది. విద్యార్థులు చదువులో రాణిస్తారు. కొత్త వ్యక్తుల వల్ల ఆర్థిక నష్టం. జాగ్రత్త వహించండి.

**అధిక-నిజ శ్రావణం:** ఉద్యోగులకు కొత్త అవకాశాలు వస్తాయి. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధిస్తారు. ప్రయాణాల వల్ల ప్రయోజనం పొందుతారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది.

**భాద్రపదం:** ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. అందుకు తగ్గ గుర్తింపు కొరవడటంతో నిరాశకు గురవుతారు. కోర్టు వివాదాలు తలెత్తవచ్చు. స్నేహితుల సహకారం లభిస్తుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి.

**ఆశ్వయుజం:** బంధువర్గంతో వైరం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అనవసర విషయాల్లో తలదూర్చొద్దు. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ కూడదు. ఖర్చులు పెరుగుతాయి. మాసాంతంలో ఆర్థికంగా కొంత పురోగతి కలుగుతుంది.

**కార్తికం:** చేసే పనిలో అనుకూలత ఉంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. వివాదాలకు దూరంగా ఉండండి. మంచి వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. పై అధికారులతో సంయమనంతో వ్యవహరించండి.

**మార్గశిరం:** ఆదాయం బాగున్నా, ఖర్చులూ ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యమైన పనుల్లో ఆలస్యం జరుగుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి. అందరితో సామరస్యంగా ఉండండి. అనవసరమైన ప్రయాణాలు వాయిదా వేయండి.

**పుష్యం:** స్నేహితుల సహకారం లభిస్తుంది. పనులు కలిసివస్తాయి. గృహ నిర్మాణ అవకాశాలు ఉన్నాయి. శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో లాభాలు కలుగుతాయి. దైవభక్తి పెరుగుతుంది.

**మాఘం:** సకాలంలో పనులు పూర్తిచేస్తారు. బాధ్యతగా నడుచుకుంటారు. కుటుంబ సహకారం లభిస్తుంది. సహోద్యోగులతో మనస్పర్థలు ఏర్పడవచ్చు. ప్రయాణాలు కలిసివస్తాయి.

**ఫాల్గుణం:** ఆరోగ్యం బాగుంటుంది. ఉత్సాహంగా పనులు పూర్తిచేస్తారు. వృథా ఖర్చులు తగ్గించుకోండి. సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటే సత్ఫలితాలు పొందుతారు. విద్యార్థులకు మంచి సమయం.

* గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. దత్తాత్రేయస్వామి ఆరాధన వల్ల గురువు అనుగ్రహం పొందవచ్చు. తరచూ మంగళవారాలు సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించండి.



## వృశ్చికం

విశాఖ 4వ పాదం, అనురాధ, జ్యేష్ఠ
ఆదాయం: 5 వ్యయం: 5
రాజపూజ్యం: 3 అవమానం: 3

**చైత్రం:** ఉత్సాహంగా పనులు చేస్తారు. ఇంట్లో సుఖశాంతులు ఉంటాయి. ఆటంకాలు ఎదురైనా చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు ఏకాగ్రత అవసరం.

**వైశాఖం:** శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆత్మీయులతో పనులు నెరవేరుతాయి. నలుగురిలో మాట చెల్లుబాటు అవుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ప్రయాణాల వల్ల ఖర్చులు పెరుగుతాయి.

**జ్యేష్ఠం:** అనవసరమైన ఆలోచనలు పక్కనపెట్టి పనులపై మనసు నిలపండి. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. పిల్లల చదువు, శుభకార్యాల విషయంలో సహాయ సహకారాలు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉంటుంది.

**ఆషాఢం:** ఈ నెల మిశ్రమ ఫలితాలు ఉన్నాయి. వివాదాల్లోకి వెళ్లకుండా ఉండండి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించండి. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది.

**అధిక-నిజ శ్రావణం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. ఉత్సాహంతో పనులు చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**భాద్రపదం:** విశ్వాసంతో పనులు చేస్తారు. ఉద్యోగులకు పై అధికారుల అండదండలు లభిస్తాయి. పదోన్నతులు, స్థానచలన సూచనలు ఉన్నాయి. కుటుంబంలో సంతోషం వెల్లివిరుస్తుంది. ఆర్థికంగా మంచి మార్పు వస్తుంది.

**ఆశ్వయుజం:** ఈ నెల మిశ్రమ ఫలితాలు ఉంటాయి. స్వయంశక్తితో పనులు పూర్తి చేసుకోవాలి. పనిభారం పెరగవచ్చు. అధికారుల ఆదరణ, సహోద్యోగుల సహకారం లభిస్తాయి. బంధువర్గంతో మనస్పర్థలు రావచ్చు.

**కార్తికం:** ప్రతి విషయంలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. కొత్త వ్యక్తులను గుడ్డిగా నమ్మరాదు. వృథా ఖర్చులను నియంత్రించాల్సిన అవసరం ఉంది. వాహన, భూముల విషయంలో నిర్ణయాలు జాగ్రత్తగా తీసుకోవాలి.

**మార్గశిరం:** ప్రారంభించిన పనులు శ్రద్ధగా పూర్తిచేస్తారు. వివాదాలకు దూరంగా ఉంటారు. వృత్తి, వ్యాపారాల్లో అనుకూల సమయం. వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. అన్నదమ్ములు, ఆత్మీయుల సహకారం లభిస్తుంది.

**పుష్యం:** ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. కొన్ని సందర్భాల్లో ఎక్కువ ఆందోళనకు గురవుతారు. క్షేత్రాలను సందర్శిస్తారు. పెద్దల సహకారం లభిస్తుంది.

**మాఘం:** శుభకార్యాలకు హాజరవుతారు. కుటుంబంతో సఖ్యతగా ఉంటారు. ఓపిక చాలా అవసరం. రాజకీయంగా పలుకుబడి పెరుగుతుంది. ప్రజాప్రతినిధులకు మంచి సమయం.

**ఫాల్గుణం:** ప్రయాణాలు కలిసివస్తాయి. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. మాట పలుకుబడి పెరుగుతుంది. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో అభివృద్ధి ఉంటుంది.

* గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. దుర్గాదేవి ఆరాధన వల్ల రాహువు అనుగ్రహం పొందవచ్చు. శక్తిమేరకు బీదసాదలకు దానధర్మాలు చేయండి. తద్వారా శనైశ్చరుడి అనుగ్రహం సిద్ధిస్తుంది.